

నగరంలోని కమాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్



ప్రతిమ మల్టిప్లెక్స్ ఎదుట ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్



నగరవాసులను ఆకట్టుకుంటున్న డిస్‌ప్లే బోర్డు

# నగరానికి 'స్మార్ట్' సొబగులు

- 18 ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, ఫ్రీ వైఫై హాట్‌స్పాట్స్
- మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా రేపు ప్రారంభం



నిఘా నీడన తెలంగాణ చౌక్

కార్పొరేషన్, జూన్ 19: రాష్ట్రంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్‌లో మరిన్ని స్మార్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. స్మార్ట్‌సిటీ కింద చేపట్టిన పనులు పూర్తి కాగా రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు. కరీంనగర్‌లో ఫ్రీ వైఫై హాట్‌స్పాట్స్, ఆటోమెటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంకు అంకురార్పణ చేయనున్నారు. అలాగే నగరపాలక సంస్థ పరిధిలోని వ్యాపార సముదాయాల నుంచి సేకరించే చెత్తను కూడా ఇకపై ట్రాకింగ్ చేసే అత్యాధునిక సాంకేతిక సేవలను కూడా ప్రారంభించనున్నారు.




నగరంలో ఏర్పాటు చేసిన వై ఫై హాట్‌స్పాట్

### *షాపుల నుంచి చెత్త సేకరణకు ఆర్ఎఫ్ఐడీ*

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, షాపుల నుంచి చెత్త సేకరణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్ చేస్తున్న అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇన్నాళ్లుగా వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి చెత్త ఆటోల ద్వారా సేకరణ చేపట్టగా పలువురు షాపు యజమానులు చెత్తను రోడ్లపై వేసేవారు. ఇందుకు చెత్తవాహనాలు రాకపోవడమే కారణమని చెప్పేవారు. ఇలాంటి ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు నగరపాలక సంస్థ ఆర్ఎఫ్ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ డిజైన్) విధానాన్ని అమలు చేయనున్నారు. ఇందులో స్వచ్ఛ ఆటోలకు దీనికి సంబంధించి యాప్‌తో కూడిన డివైస్‌ను అందిస్తున్నారు. అలాగే షాపు యజమానులకు ఒక క్యూఆర్ కోడ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే నగరంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద 5150 కమర్షియల్ షాపులకు ఏర్పాటు చేసిన ఆర్ఎఫ్ఐడీని లింక్ చేశారు. వీరి నుంచి ఈ పద్ధతిలో ప్రస్తుతం చెత్తను సేకరించే ట్రయల్ రన్ విజయవంతంగా సాగుతున్నది. ఈ విధానంలో ఆయా వాణిజ్య సంస్థల నుంచి ప్రతి రోజూ ఏ సమయంలో చెత్త సేకరిస్తున్నారో పరిశీలించడంతోపాటుగా ఏ మేరకు చెత్త వస్తున్నదని కూడా తెలుసుకోవడానికి వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో ఏయే వ్యాపార సంస్థల యజమానులు ప్రతి రోజూ చెత్తను అందిస్తున్నారు.. ఎవరు అందించడం లేదన్న విషయం కూడా తెలుసుకోవడానికి వీలుంటుందని అధికారులు పేర్కొన్నారు. నగరంలోని అన్ని వ్యాపార సంస్థలకు ఈ విధానాన్ని అమలు చేయడంతోపాటు ప్రతి 400 షాపులకు ఒక స్వచ్ఛ ఆటోను కేటాయించనున్నామని అధికారులు తెలిపారు. దీని వల్ల ప్రతి షాపు నుంచి చెత్త సేకరణకు అవకాశం ఉంటుందని తెలిపారు.





నగరంలో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డులు

## బల్దియా ఆఫీసులో కంట్రోల్ సెంటర్

స్మార్ట్‌సిటీ పనుల్లో భాగంగా నగరంలో సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ వ్యవస్థ, పర్యావరణ పరిస్థితులు తెలుసుకొనేందుకు రూ.94 కోట్లతో పనులు చేపట్టారు. ఇప్పటికే పూర్తి కాగా వీటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తాత్కాలికంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోనే కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నారు. ఈ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మానిటరింగ్ వాల్, కంట్రోల్ రూం, 14 చౌరస్తాల్లో ఆటోమెటెడ్ ట్రాఫిక్ సిగ్నల్స్, 18 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, 8 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్ని రకాల సమాచారం అందించే డిస్‌ప్లే బోర్డులు, ఐదుచోట్ల ఏర్పాటు చేసిన ఎన్విరాల్‌మెంట్ సెన్సార్లు, 18 ప్రాంతాల్లో ఫ్రీ వై ఫై హాట్ స్పాట్స్‌ను ప్రారంభించనున్నారు.




నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్



సిగ్నల్‌లైట్స్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANMAKONDA**

**O.S. No 678 of 2020**

Between:
Bathula Eshwari and others
...Petitioners/plaintiffs
And
Chinthi Reddy Madhukar Reddy and others
....Respondents/ Defendants

To,
**D2).** Anugu Prathap Reddy ,S/o. Ram Reddy, Age: 58 yrs, Occ: Agriculture, R/o. Rampure village, Huzurabad Mandal, Karimnagar dist.
**D4).** V. Surendar Reddy ,S/o. Raji Reddy, Age: 47 yrs, Occ: Business, R/o. Chinnapendial village, Huzurabad Mandal, Karimnagar dist.

**NOTICE**

Whereas the above named plaintiffs have filed the above suit for permanent injunction suit in respect of the suit schedule property against defendant no. 2 & 4 and also others. Inspite of notice sent to you through the Hon'ble court you are avoiding intentionally, you are directed to appear before the Hon'ble court THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANMAKONDA, on 07-07-2023 at 10.30 Am. Either personally or through an advocate to submit your reply , otherwise the matter will be decided against you exparte.

// BY ORDER OF THE COURT//
Sd/- **BAKKERA GIRISH KUMAR,**
Advocate, Hanmakonda

జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నమస్తే తెలంగాణ యాజమాన్యానికి,
పాత్రికేయ మిత్రులకు, సిబ్బందికి
కరీంనగర్ జిల్లా ట్రేడర్స్ &
ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

## జిల్లా మత్స్య శాఖ అధికారి వారి కార్యాలయం, కరీంనగర్.

ఆర్.సి.నెం.86/D/2006 **షార్ట్ టెండర్ నోటీసు** తేది: 19-06-2023

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలము, రెడ్డిపల్లి గ్రామములో మత్స్య శాఖ ఆధీనములో గల ఊర చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుబడు చేపల పట్టుబడి మరియు విక్రయంలో ఈ క్రింద చూపిన విధంగా చేపల వ్యాపారులు చేపల పట్టుబడి చేసి కొనుగోలు చేసుకొనుటకు సీల్డ్ టెండర్ కోరబడుచున్నవి. ఐస్ చేపల నిల్వ, రవాణా మొదలగునవి టెండరు దారుడు భరించవలెను.

| క్రమసంఖ్య | చేప రకము పేరు | వివరములు | కిలో ఒక్కంటికి ధర రూ\|\| |
|---|---|---|---|
| 1 | బొచ్చె,రోహు,మ్రిగాల బంగారు తీగ(తెల్ల చేపలు) | ఏసైజు చేప అయినను | |
| 2 | కొర్ర మీను (నల్ల చేపలు) | ఏసైజు చేప అయినను | |
| 3 | ఇతర చేపలు (MISC) | ఏసైజు చేప అయినను | |

పైన పేర్కొనబడిన రెండు రకాలు అనగా బొచ్చె,రోహు, మ్రిగాల, బంగారు తీగ మరియు కొర్రమీను (నల్ల చేపలు) ఇతర రకాల చేపలు కలిపి టెండర్ ఫారం జిల్లా మత్స్య శాఖ అధికారి,కరీంనగర్ వారి నుండి రూ|| 2000/- (రెండు వేలు రూపాయలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి కార్యాలయము పని చేయు వేళల్లో తేది: 22.06.2023 నుండి 24.06.2023 మధ్యాహ్నం 3.00 గంటల వరకు పొందవచ్చును, దారావత్ రూ. 50,000/- ( అక్షరాల యాభై వేలు రూపాయలు మాత్రమే ) జిల్లా మత్స్యశాఖ అధికారి (District Fisheries Officer) కరీంనగర్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను. ఇట్టి డి.డి.తో పాటు పూర్తి చేసిన సీల్డ్ టెండర్ ఫారం జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ గారి కార్యాలయములో ఏర్పాటు చేసిన సీల్డ్ బాక్స్‌లో తేది: 24.06.2023 నాడు సాయంత్రం 4.00 గంటల లోపు దాఖలు చేయవలెను. మరియు అదే రోజు అనగా తేది: 24.06.2023 నాడు సాయంత్రం 5.00 గంటలకు జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ వారి కార్యాలయములో తెరువబడును.

మిగతా వివరములకు జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ వారి కార్యాలయములో సంప్రదించగలరు.

**గమనిక: షార్ట్ టెండర్ డాక్యుమెంట్స్ జారీకి మరియు ఏ కారణం లేకుండా తిరస్కరించుటకు సర్వ హక్కులు జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ వారికే చెందియున్నవి. తుది నిర్ణయం ఈ క్రింది సంతకం దారునిదే అని తెలియజేయనైనది.**

**సం/- జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్**